ఇంటింటా జనమద్యరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023

మహారాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషన్‌ను కలిసిన ఎంపీ బీబీపాటిల్



నవతెలంగాణ-జుక్కల్
బీఆర్ఎస్ పార్టీ తరఫున జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, తెలంగాణ స్టేట్ డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ సోమ భారత్ కుమార్ మహారాష్ట్ర స్టేట్ ఎలక్షన్ కమిషనర్ ఉరువిందర్ పాల్‌సింగ్ మదన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహారాష్ట్ర స్టేట్ ఎలక్షన్‌లో భారత రాష్ట్ర సమితి పార్టీ పేరును నమోదు చేయుటకై కావలసిన పార్టీ పత్రాలను సమర్పించారు. అనంతరం మహారాష్ట్ర స్టేట్ ఎలక్షన్ కమిషనర్‌కు పుష్ప గుచ్ఛం అందించారు.

ఇసుక వేలం పాటలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం

నవతెలంగాణ-జుక్కల్
ఇసుక బహిరంగ వేలం పాటలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చిందని ఎమ్మార్వో గణేష్, ఎస్ఐ మురళి అన్నారు. ఇటీవలే అక్రమ ఇసుక ధ్రువపత్రాలు లేకుండా తరలిస్తున్న క్రమంలో రెవెన్యూ, పోలీసులు ఐదు టిప్పర్లు, ఒకలారీని పట్టుకుని కేసు నమోదు చేశారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం బహిరంగా వేలం పాట నిర్వహించారు. మొత్తం వేలంపాటలో 51 మంది డిపాజిట్లు చేసి పాల్గొన్నారు. రూ.2,26,000 వేలం పాటలో ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. వేలం పాటలో తహసీల్దార్ గణేష్, ఆర్ఐ రాంపటేల్, ఎస్ఐ మురళి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌తో భయంభయం

- శిథిలావస్థలో జుక్కల్ ప్రయాణ ప్రాంగణం
- పెచ్చులూడుతున్న పైకప్పు
- కనీస సౌకర్యాలు కరువు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



పెచ్చులూడిన దృశ్యం



శిథిలావస్థకు చేరుకున్న బస్టాండ్

నవతెలంగాణ-జుక్కల్
జుక్కల్ బస్టాండ్ భయంభయంగా మారుతోంది. పెచ్చులూడుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు సతమతమవుతున్నారు.
మండల కేంద్రంలోని బస్టాండ్‌ను ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్మించారు. అప్పటి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బషిరోద్దీన్ బాబు ఖాన్ ఈ బస్టాండ్‌ను ప్రారంభించారు. బస్టాండ్‌ను నిర్మించి సుమారు 40 ఏండ్లు గడుస్తోంది. నాటి నుంచి నేటి వరకు ప్రయాణికులకు నీడనిచ్చిన బస్టాండ్ ప్రస్తుతం శిథిలమైపోయింది. పై పెచ్చులూడుతున్నాయి. పునాదికి, గోడల మూలలకు చీలికలు వచ్చి జాయింట్‌లు విడిపోయాయి. వాష్ రూం కూడా శిథిలం కావడంతో మహిళలు మూత్రానికి పొదల చాటుకు వెళ్లే దుస్థితి నెలకొంది. అలాగే బస్టాండులో ప్యాసింజర్ గైడ్ లేకపోవడంతో బస్టాండ్‌లోనే ప్రయివేట్ వాహనాలను నిలిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ప్రయివేట్ వాహనాల జోరు కొనసాగుతోంది. ఇక బస్టాండ్ చుట్టూరా ఉన్న స్థలం ప్రయివేట్ వ్యక్తులు కబ్జా చేసి వ్యాపారాలు చేస్తున్నారు.

పట్టించుకోని ఆర్టీసీ సిబ్బంది..
సమస్యలతో శిథిలావస్థలో ఉన్న జుక్కల్ బస్టాండ్‌ను పట్టించుకునే నాథుడు లేరు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ ప్రయాణికులకు ముఖ్యమైన కేంద్రంగా జుక్కల్ ఉన్నప్పటికీ మెరుగైన సౌకర్యాలు లేక బస్టాండ్ లోకి మహిళలు రావాలంటేనే జంకుతున్నారు.

ఆకతాయిలకు అడ్డాగా..
చీకటి పడిందంటే తాగుబోతులు సిట్టింగ్ చేస్తున్నారు. సాయంత్రం ఏడు గంటలు అయిందంటే దరిదాపుల్లోకి ఎవరూ రారు. అంతా ఆకతాయిలు వచ్చి మందు, సిగరెట్లు చేస్తూ ఆకతాయిలకు అడ్డగా మారింది.

మూడు రాష్ట్రాలకు బస్సు సౌకర్యం..
జుక్కల్ నుంచి కర్ణాటకలోని ఔరాద్ తాలుకా కేంద్రం వరకు బస్సు సౌకర్యం ఉంది. మహారాష్ట్రలోని హనేగాం, దెగ్లూర్‌కు సౌకర్యం ఉంది. రోజుకు వందలాది మంది వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు.బస్టాండ్ పెచ్చులూడుతుండటంతో పాటు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గల్లాలు పట్టుకున్న
అధికార పార్టీ నాయకులు

పోలీస్‌స్టేషన్‌లోనే గొడవ

- నచ్చజెప్పి పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు పంపించివేసిన పోలీసు సిబ్బంది



గొడవ పడుతున్న టీఆర్ఎస్ నాయకులు.. సముదాయిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బోధన్
ప్రజలకు ఆదర్శంగా ఉండవలసిన నాయకులు.. పోలీసుల ఎదుట గొడవ పడడంతో మండల ప్రజలు విస్తు పోయారు. గురువారం ఓ కేసు విషయంలో ఎడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన అధికార పార్టీ నాయకులు మాట మాట పెరిగి ఒకరిని ఒకరు దూషించుకుంటూ గల్లాలు పట్టుకుని దాడులు చేసుకునే స్థాయికి వచ్చారంటే ఎడపల్లి మండలంలో నాయకుల మధ్య విభేదాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోంది. ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీరాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య యాదవ్ ఓ కేసు విషయంలో పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఎస్ఐ చాంబర్‌లో కూర్చున్న సందర్భంగా గ్రామంలో సీసీ కెమెరాల విరాళాల అంశంపై చర్చ జరిగింది. గ్రామంలో సీసీ కెమెరాల విరాళాలు పోలీస్‌స్టేషన్‌లో సౌకర్యాలపై చర్చ జరిగింది. ఇదే క్రమంలోనే చర్చ పక్కదారి పట్టి వ్యక్తిగత దూషణలకు దారితీసింది. అంతలోనే ఒకరికొకరు దూషించుకుంటూ గల్లాలు పట్టుకుంటూ కొట్టుకోవడానికి సిద్ధపడినట్టు సమాచారం. తక్షణమే తేరుకున్న స్టేషన్ పోలీస్ సిబ్బంది వెంటనే వారిని విడిపించి పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు పంపించి వేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు పరస్పర దూషణలు చేసుకుంటూ ఒకరిపై ఒకరు విరుచుకుపడి గల్లాలు పట్టుకొని కొట్టుకోవడానికి సిద్ధపడ్డడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలోని పలు మండలాల్లో అధికార పార్టీ నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో అంతర్గతంగా విభేదాలు ఉన్నాయని పచ్చ గడ్డివేస్తే భగ్గుమనే స్థితిలో పరిస్థితులు నెలకొన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఏదేమైనా నాయకులు ఇలా బహిరంగంగా దూషణలు చేసుకోవడం, గొడవలు చేసుకోవడంతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది.

సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి

- ఎంపీడీవో నరేష్

నవతెలంగాణ-జుక్కల్
సంత్ సేవాలాల్ జయంతిని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే అధ్యక్షతన ఫిబ్రవరి 25న అధికారికంగా నియోజకవర్గ స్థాయిలోని ఆరుమండలాలకు గానూ జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించాలని తలపెట్టినామని ఎంపీడీవో నరేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గానూ నియోజవర్గస్థాయిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, గిరిజనులు పాల్గొని సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. గురువారం ఎల్లారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బస్‌స్టాండ్ ఆవరణలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు నిబంధనలు పాటించాలని, సరైన పత్రాలు లేని వాహనాలపై జరిమానా విధిస్తామని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ, హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్‌రెడ్డి, కానిస్టేబుల్ రాధాకృష్ణ, హెూంగార్డ్ అర్జున్‌గౌడ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
మండలంలోని హాజీపూర్ గ్రామంలో ఎంపీపీ మాధవి కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాధవి మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం వచ్చేవారికి తగిన సౌకర్యాలు కల్పించాలని అవసరం ఉన్న వాళ్లకు కళ్ళ అద్దాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని గొల్లపల్లిలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ దశరథ్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పాల లావణ్య మల్లేష్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్‌రెడ్డి మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో, తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.ఐదు లక్షల సీసీ రోడ్డు పనులను, స్థానిక ఎమ్మెల్యే సురేందర్ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్తినేని రవీంద్రరావు, రైతుబంధు జిల్లా డైరెక్టర్ కాసర్ల రాజేందర్, ఉప సర్పంచ్ నరసయ్య, నాయకులు పాల మల్లేష్, మహిపాల్, లింగారెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు విలువలకు కట్టుబడిన వ్యక్తి..
పరుచూరి కుటుంబరావు

- సంతాప సమావేశంలో వక్తలు
- పార్థివదేహం మెడికల్ కళాశాలకు అప్పగింత



పార్థివదేహంపై పార్టీ జెండా కప్పుతున్న అన్నె నారాయణరావు

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ
కమ్యూనిస్టు విలువలకు కట్టుబడిన వ్యక్తి.. పరుచూరి కుటుంబరావు అని పలువురు వక్తలు అన్నారు. అనారోగ్యంతో మరణించిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు పరుచూరి కుటుంబరావు సంతాప సభను జిల్లా కేంద్రంలోని మాధవ్‌నగర్‌లో నిర్వహించారు. అంతకుముందు సీపీఐ(ఎం), సీపీఐ, న్యూడెమోక్రసీ, ప్రజాపంథా, కాంగ్రెస్, టీఆర్ఎస్ తదితర పార్టీలకు చెందిన నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, అన్నె నారాయణరావు కుటుంబరావు పార్థివ దేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు అధ్యక్షతన సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు, రైతాంగం, గ్రామాభివద్ధిపై నిరంతరం పరితపించే వ్యక్తి పరుచూరి కుటుంబరావు అని అన్నారు. తాను నమ్మిన విషయాల పట్ల నిక్కచ్చిగా నిర్మోహమాటంగా నిలబడి చివరి వరకు పోరాడే వారని, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు క్లాసులు నిర్వహించటంలో ఎంతో కషి చేశారని తెలిపారు. జిల్లాలో తొలితరం సీపీఐ(ఎం) నాయకుల్లో ఒకరుగా చివరి వరకు పార్టీ పట్ల అంకితభావంతో ఉన్నారని అన్నారు.
అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో వైద్యవిద్యార్థుల పరిశోధనకోసం మెడికల్ కాలేజీకి అప్పగించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, సబ్బని లత, శంకర్‌గౌడ్, వెంకటేష్, గంగాధర్, ప్రజానాట్యమండలి నాయకులు ఆనంద్, సిర్ప లింగం, న్యూడెమోక్రసీ నాయకులు ఆకుల పాపయ్య, వేల్పూర్ భూమయ్య, ఎల్.బి.రవి, సాయిబాబా, ప్రజాపంథా నాయకులు వనమాల కష్ణ, ప్రభాకర్, మల్లేష్, సీపీఐ నాయకులు భూమయ్య, న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విలువల కోసం ఎర్రజెండాలో కొనసాగిన పరుచూరి.. : మాజీ మంత్రి మండవ
మానవీయ విలువల కోసం తుది శ్వాస వరకూ కమ్యూనిస్టుగా ఎర్రజెండాలో పరుచూరి కుటుంబరావు కొనసాగారని ఆయన బామ్మర్ది అయిన మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి (అడ్వకేట్) పరుచూరి శ్రీధర్ తన తండ్రి పరుచూరి కుటుంబరావు కండ్లను లయన్స్ క్లబ్ వారికి అందజేశారు. మాధవనగర్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన సభలో మండవ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. చివరి వరకు కుటుంబరావు తాను నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతో ఉంటూ గ్రామంలో తారతమ్యాలు లేకుండా ఏ సమస్య వచ్చినా నిక్కచ్చిగా నిలబడి తప్పును తప్పని, న్యాయం ఎటువైపు ఉంటే అటువైపు నిలబడే వారని అన్నారు. ఒక సందర్భంలో మనసు నొప్పించుకున్న వాళ్లకు తర్వాత వారికి ఏది న్యాయబద్ధంగా ఉందో అర్థం చేసుకుంటే చాలనే వారని అన్నారు. ఏది న్యాయమైన నిర్ణయం అయితే అదే నిర్ణయం చేసేవారని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి కుటుంబ సభ్యులను కూడా వామపక్ష భావజాలానికి పరిచయం చేసి ఆదర్శంగా తమ పిల్లలను తీర్చిదిద్ది వామపక్ష పార్టీలో పనిచేసే విధంగా ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కమ్యూనిస్టు విలువలు చాలా మహోన్నతమైనవని, హిమాలయ శిఖరాల కన్నా ఉన్నతమైనవని, అలాంటి ఉన్నతమైన విలువల కోసం కుటుంబరావు దగ్గరనే రాజకీయాలు నేర్చుకున్నానని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్లే ముందు కుటుంబరావు ఆశీర్వాదం తీసుకోవడానికి వచ్చినప్పుడు నిన్ను నమ్మి ఎన్నుకున్న ప్రజల వైపు నిలబడాలని నన్ను ఒక చెంప దెబ్బ వేసి (గుర్తు ఉండటం కోసం) నామినేషన్‌కు పంపించేవారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడినప్పుడే విలువ దక్కుతుందని చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.





నిజామాబాద్‌సిటీ : మృతదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగిస్తున్న దృశ్యం

ఆరోగ్య లక్ష్మీ పథకంతో
గర్భిణులకు పోషకాహారం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి




వివరాలు తెలుసుకుంటున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ తిరుమల్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్
ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం అందుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి అన్నారు. సదాశివనగర్ మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీ కేంద్రాలను, ఆరోగ్య ఉప కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల వయసును బట్టి ఎత్తుకు తగిన విధంగా బరువు ఉండే విధంగా చూడాలన్నారు. వయసుకు తగిన ఎత్తు, బరువు లేకపోతే వారికి అదనంగా పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు ద్వారా గర్భిణులకు అందించే మందులు, డ్రైఫ్రూట్స్ వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సాయన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వీధి కుక్కలతో భయం భయం..

- విద్యార్థిపై కుక్కల దాడి



గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ సమీపంలో ఒక ప్రయివేట్ పాఠశాలలో చదువుకునే దోండిబా అనే విద్యార్థి దారిలో వెళ్తుండగా వీధి కుక్కలు ఆ విద్యార్థిపై దాడి చేశాయి. మూడు కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో స్థానికులు గమనించి విద్యార్థికి కాపాడారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కుక్కలు దాడి చేసి ఒక బాలుడి ప్రాణాలు పోయిన విషయం తెలిసిందే. అలాంటి ఘటనే గురువారం సైతం జరిగేది. స్థానికులు అప్రమత్తమై బాలుడిని కాపాడటంతో పెను ప్రమాదం తప్పింది. ఇదిలా ఉండగా.. మండల కేంద్రంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరించడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు.

మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సంగమేశ్వర్

- వైస్ చైర్మన్‌గా జుల్పే శివాజీ

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చైర్మన్‌గా సంగమేశ్వర్, వైస్ చైర్మన్‌గా జుల్పే శివాజీని నియమించినట్టు మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ విట్టల్ గురువారం తెలిపారు. గత కొన్ని రోజులుగా మద్నూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎవరనేది ఉత్కంఠతో ఎదురుచూస్తున్న దానికి రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు మార్కెట్ కమిటీ సెక్రటరీ తెలిపారు. మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామక ఉత్తర్వులు జారీకావడంతో ఉత్కంఠకు తెరపడింది. త్వరలోనే పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు మార్కెట్ కమిటీ సెక్రటరీ తెలియజేశారు.

భిక్కనూరులో ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
మండలంలోని భిక్కనూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్ ఉపాధి హామీ పనులను గురువారం ప్రారంభించారు. గ్రామ శివారులోని చౌటకుంటలో చేపల చెరువు పనులను చేపడుతున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాగయ్య, కారోబార్ రాజు, వార్డు సభ్యుడు చాకలి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

వలసలు తగ్గలే.. బతుకులు మారలే

- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



రామారెడ్డి : మాట్లాడుతున్న ఈటల రాజేందర్

నవతెలంగాణ-రామారెడ్డి/లింగంపేట్/కామారెడ్డిటౌన్
తెలంగాణ వస్తే వలసలు ఉండబోవని.. బొగ్గు బావుల బతుకులు మారుతాయని కేసీఆర్ చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని హుజురాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యానికి రూ.45వేల కోట్లు ఆదాయం వస్తుందని, రైతుబంధుకు, కల్యాణలక్ష్మికి రూ.30వేల కోట్లు కూడా ఖర్చు కావడం లేదని తెలిపారు. డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల పథకం, నిరుద్యోగ భృతి, రైతుల రుణమాఫీ అమలైన దాఖలాలు లేవని, అక్కడక్కడ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పేదలు తాళాలు పగులగొట్టి నివసిస్తే, పోలీసులు బలవంతంగా ఖాళీ చేస్తున్నారని అన్నారు. అంతకుముందు శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. కాలభైరవస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి సొసైటీ వైస్‌చైర్మన్ ప్రశాంత్‌గౌడ్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన 70 మంది యువకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, మరి బాబురెడ్డి, రామ్‌రెడ్డి, ఎంజీ వేణు గోపాల్ గౌడ్, నారెడ్డి రాజిరెడ్డి, రూపేందర్‌రెడ్డి, పఠాన్ అంజాద్ ఖాన్, గౌస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
లింగంపేట్ : తెలంగాణ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం తాగుడుకు బానిసలుగా చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. మండలంలోని మోతే గ్రామంలో ప్రజా గోస బీజేపీ భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మర్రి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
కామారెడ్డి టౌన్ : మండలంలోని అడ్లూరు గ్రామంలో ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లాల్లో ప్రజలు మట్టిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్నారని, ఎక్కువగా విదేశాలకు వెళ్లి జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విదేశం వెళ్లే వారికి ఏజెంట్లను ఏర్పాటు చేసి ఉచితంగా విదేశాలకు పంపుతామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

27న భవిష్యనిధి అదాలత్‌కు హాజరు కావాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిధి ఆప్కే నిగత్ 2.0 (మీ ఇంటివద్దకు ఈపీఎఫ్‌ఓ) కార్యక్రమం ఈనెల 27న ఉదయం 09 గంటల నుండి 5.45గం వరకు సీహెచ్‌వి శ్రావణ్ కుమార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, చేపూర్-ఆర్మూర్‌లో శ్రీనివాస్ రావు ఎన్ ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాంప్లెక్స్ కామారెడ్డి జిల్లాలో కార్యక్రమం నిర్వహించనున్నట్టు హనుమంతప్ప ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఎఫ్ చందాదారులు, యజమానులు, పెన్షనర్లు తగిన ఆధారాలతో నిధి ఆప్కే నికతా 2.0 హాజరు కావాలని తెలిపారు. ఫిర్యాదులు అక్కడికక్కడే విని పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని క్యాంప్‌లో పాల్గొని ఉపయోగించుకోవాలని కోరారు.

నేడు ముప్కాల్‌కు మంత్రి రాక

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రానున్నట్లు ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డి తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖా నుంచి రూ.34 లక్షలు, సర్వశ్రేయోనిధి నుంచి రూ.27.20 లక్షల రూపాయలు, మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ ద్వారా మరో రూ.6.80లక్షల రూపాయలు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అందుకు విశేష కృషి చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి గురడి రెడ్డి కాపు సంఘ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీల సమస్యలపై సమ్మె

- సీఐటీయూ

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న రమేష్‌బాబు

అంగన్వాడీ సమస్యలపై మార్చ్ ఒకటి నుండి మూడు వరకు జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు కే దేవగంగు మాట్లాడుతూ..అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటంతో రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 20 డిమాండ్లతో జరిగే ఈ సమ్మె విజయవంతం చేయాలని వారన్నారు. నూతన జాతీయ విద్యా విధానం మూలంగా అంగన్వాడీ వ్యవస్థకు నష్టం జరుగుతుందని, దాన్ని విరమించుకోవాలని, కార్మిక చట్టాలను మార్చి తెచ్చిన కోడులను రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యాన్ని అమలు చేయాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇవ్వాలని, కనీస వేతనం నెలకు 26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఆన్ లైన్ విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలను బకాయిలతో చెల్లించాలని, సెలవులు ప్రభుత్వ పాఠశాలలతో మనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి పి స్వర్ణ, కార్యనిర్వాక అధ్యక్షురాలు చంద్రకళ ఉపాధ్యక్షులు మంగ, శివరాజమ్మ సహాయ కార్యదర్శులు వాణి ,గోదావరి, ఎలిజబెత్ ఆయా ప్రాజెక్ట నాయకులు లావణ్య యమునా, ప్రమీల, రుక్మిణి తదితరులతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ విజేతలుగా విజయ్ విద్యార్థులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజారాం స్టేడియంలో ఈనెల 22న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో విజయ్‌హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ ప్రభాదేవి గురువారం తెలిపారు. 9వ తరగ విద్యార్థులు శ్రీ వైష్ణవి 400 మీ. పరుగు పందెంలో బంగారు పతకం, బి. సుశాంత్ రజత పతకాన్ని సాధించారన్నారు. ఈనెల 25, 26 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కార్యదర్శి డా.అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ విజేతలు క్రీడాకారులను, పి ఈ టి లను అభినందించారు.

8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ బుధవారం తెలిపారు. పట్టుబడిన ఎనిమిదిమందిపై కేసు నమోదు చేసుకొని 16 మందికి గురువారం నగరంలోని టిటిఐ సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం గురువారం పట్టణంలోని 9, 12, 30 వార్డుల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడివారినుండి వృద్ధుల వరకు కంటి సమస్య ఉన్నవారు కేంద్రాలకు వచ్చి ఉచితంగా కళ్లద్దాలు, సరిపడు మందులు, డ్రాప్స్ తీసుకొని కంటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినితపవన్ ,వైస్ చైర్మన్ షేక్ మున్నా, కౌన్సిలర్స్, కొనపత్రి కవిత కాశిరాం తాటి హనుమన్లు ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రైవేటుగా ఐటీఐ పరీక్ష రాసే అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రైవేటుగా ఐటిఐ పరీక్ష రాసే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏం.కోటి రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఐటిఐలలో ప్రైవేటుగా (చదువు మధ్యలో ఆపివేసి ప్రైవేటు కంపెనీలలో పనిచేసుకునే వారు) చదువుకోవాలనుకునే అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్ ఏం.కోటి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ రీజియన్‌లో ములుగు రోడ్‌లోగల రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ (ఆర్డీడీ) కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు లభిస్తాయని, దరఖాస్తు దారులు ఈనెల 28 వరకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు, సీఓఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ) ఉత్తీర్ణులైన అభ్యర్థులు, ఎస్సివీటీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ వొకేషనల్ ట్రైనింగ్) లలో ఐటీఐ పరీక్ష రాసి ఉత్తీర్ణులైన అభ్యర్థులతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మూడేళ్ల పని అనుభవంతో జీపీఎఫ్, ఈపీఎఫ్ కలిగి ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 ప్రభుత్వ ఐటీఐలలో ఖాళీలు ఉన్నాయని, ఇతర వివరాలకు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్(ఆర్డీడీ) కార్యాలయం వరంగల్ లో సంప్రదించాలని సూచించారు.

డిగ్రీ కళాశాలకు అదనపు గదులు సమకూర్చాలని జెడ్పీటీసీకి వినతి



వినతిపత్రం అందజేస్తున్న వైస్‌ప్రిన్సిపాల్, తదితరులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అదనపు గదులు సమకూర్చాలని గురువారం జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్‌కు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట కిషన్ వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు జెడ్పిటిసితో మాట్లాడుతూ.. తమ కళాశాలలో అన్ని గ్రూపులు కలుపుకొని నాలుగు వందలమంది విద్యార్థులు ఉన్నారని, వారికి ఇప్పుడున్న గదులు సరిపోవడంలేదని దృష్టికి తీసుకొచ్చారు. కేశాల భవనంపై అదనపు గదులకు నిధులు అందించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లసారిక హన్మంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, కిషోర్ రెడ్డి, సుభాష్, బొక్కల బాలయ్య, శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, ప్రిన్సిపాల్ పృత్యు, లెక్చరర్ మోహన్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కె.నాగరాజు వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న సీపీ నాగరాజు

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ నాగరాజు అన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోని వైస్రాయ్ గార్డెన్ సాయి ఎస్ఆర్‌కే హెూండా షోరూం వారి నూతన ద్విచక్ర వాహనం యాక్టివా హెచ్ స్మార్ట్ సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఈ వాహనం కాలానికి అనుగుణంగా మంచి సౌకర్యాలతో తయారు చేశారని, ఇద్దరు సౌకర్యంగా కూర్చునే విధంగా రూపొందించారని తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ ధరించాలని అన్నారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది వాహనంపై కూర్చోకూడదని తెలిపారు. ఫోర్ వీలర్ వాహనాలు నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవా లన్నారు. ఏ ఒక్కటి అతిక్రమించిన వాహనదారులే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురవు తుందని తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడపకూడ దన్నారు. ఈ సందర్భంగా ఈ వాహన ప్రత్యేకతల గూర్చి షోరూం యజమాని కట్టాశీకాంత్, మేనేజర్ కె.నవీన్ మాట్లాడుతూ.. ఈ వాహనంలో సరికొత్త 6 రకాల కలర్స్, కీలేకుండా వాహనం స్టార్ట్ అవుతుంద న్నారు. వాహనం పోయిన పక్షంలో వాహనం ఎక్కడ ఉందో గుర్తించవచ్చని తెలిపారు. ఒక లీటర్కు 55 కిలోమీటర్ల దూరం ఇస్తుందన్నారు. ఎక్స్ షోరూం ధర రు.82,138 అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీకాంత్, మేనేజర్ పెరుమాళుషోరూం యామించి శ్రీకెట్టా సుదర్శన్ రెడ్డి, కంపని మేనేజర్ సాగర్ సబ్బీస్ షోరూం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమను సందర్శించిన క్షత్రియ ఇంజనీరింగ్ విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామ శివారులోగల క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థుల గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ గజానన్ ఆగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను సందర్శించారు. ప్రాక్టికల్స్ అంశాలలో భాగంగా సందర్శించారు. ఈ పరిశ్రమ ప్రతినిధులు ఎగుమతి, ప్రాసెసింగ్‌కు సంబంధించిన బియ్యం ఉత్పత్తిని విద్యార్థులకు చూపించారు. మార్కెట్లో పోటీదారుల నుంచి తట్టుకునేందుకు ఎలాంటి వ్యూహాలు అవలంబిస్తున్నారో, అదేవిధంగా మానవ వనరులు, విత్తన నిర్వహణ, ఉత్పత్తికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గజానన్ పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. పారిశ్రామిక సందర్శన తమకు ఎంతగానో ఉపయోగపడిందని, పరిశ్రమల ప్రక్రియ, మానవ వనరుల మార్కెటింగ్, ఉత్పత్తి, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలను విద్యార్థులు తెలుసుకున్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్, ఆర్కే పాండే, విభాగాధిపతి డా. మాడవేడి సుధాకర్, సీనియర్ అధ్యాపకులు సుధాకర్, ప్రతిమ, భరత్, అనూష పాల్గొన్నారు. కంపెనీ హెచ్ఆర్ హెడ్ ప్రమోద్ త్రిపాఠి, అసిస్టెంట్ హెచ్ఆర్ పర్చా శ్వేత, ప్లానింగ్ హెడ్ తల్లా సాయి కిరణ్, మెయింటెనెన్స్ హెడ్ అమిత్ చావ్లా, సీనియర్ మెయింటెనెన్స్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు

తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్‌లో మహాజనసభ

- హాజరవనున్న డీసీఓ సింహాచలం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఈ నెల 27న తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్‌లో మహాజన సభ జరుగుతుందని, సంఘ సభ్యులు, డిపాజిట్ దారులు హాజరుకావాలని పీఏసీఎస్ అధ్యక్షులు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సభలో ముఖ్య ఎజెండా అంశాలుగా పీఏసీఎస్ ఆస్తుల అమ్మకం, డబ్బులు మోసపోయిన డిపాజిట్ దారుల డబ్బుల చెల్లింపుల గురించి సమావేశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశానికి డీసీఓ సింహాచలం హాజరవుతారని తెలిపారు.

సంత్ రామారావు మహారాజ్ 3వ వార్షికోత్సవం

- పాల్గొన్న జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ-ధర్పల్లి

సంత్ రామారావు మహారాజ్ 3వ వార్షికోత్సవంలో గురువారం జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ పాల్గొన్నారు.

భోగ్ కార్యక్రమములో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరి పుత్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను గుర్తించి గ్రామ పంచాయతీలుగా చేశారన్నారు. ఏళ్ల తరబడి వారు పోడు భూములు సాగుచేస్తున్నారని, త్వరలో వారికీ హక్కు పత్రాలు అందించనున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్‌రాజ్, సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, మహిపాల్ యాదవ్, సుభాష్, శివరాం, రమేష్ నాయక్, కిషోర్ రెడ్డి, ధారావత్ గోపాల్, రాజేష్ నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మాల బ్యాగరుల సంక్షేమానికి కృషి చేయాలి

- రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎత్తపు కేశవులు

నవతెలంగాణ-నవీపేట్



మాట్లాడుతున్న ఎత్తపు కేశవులు

మాల బ్యాగరుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మాల బ్యాగరుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎత్తపు కేశవులు అన్నారు. మండల కేంద్రంలో నవీపేట్, రెంజల్ మాల బ్యాగరులతో ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాల బ్యాగరులు, కాటికాపరులు తమ కులవృత్తిని నమ్ముకొని తరతరాలుగా జీవనం సాగిస్తున్నారని , వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలతో కృషి చేయాలని అన్నారు. మాల బ్యాగరులకు ప్రభుత్వ పరంగా హెల్త్ కార్డులు, 10వేల జీవన భృతి, 10 లక్షల చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రమాదబీమా, దహన సంస్కారాలకు పదివేల రూపాయలు, డబుల్ బెడ్ రూమ్ లతోపాటు మూడెకరాల మన్యం భూమి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా హెల్త్ కార్డును జిల్లా అధ్యక్షులు సక్కి గంగాధర్‌కు అందజేశారు. కార్యక్రమంలో గైనీ వినోద్ కుమార్, గైని సురేష్, గంగా కిషన్, బ్యాగరి గంగాధర్, లావణ్య, భీమ్ సింగ్, గైని నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోటరీ అంతర్జాతీయ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న రోటరీ సభ్యులు

నిజామాబాద్‌నగరంలోని బర్కత్‌పురనందుగల రోటరీ కార్యాలయంలో రోటరీ అంతర్జాతీయ 118వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నట్లు అధ్యక్షులు సతీష్ షాహ తెలిపారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల మాట్లాడుతూ..అంతర్జాతీయ రోటరీ అక్షరాసత వైపు పయనిస్తుందని అన్నారు. ఇంతే కాకుండా మహిళా శిశువు ఆరోగ్యం పరిశుభ్రత శాంతి పర్యావరణం వంటి వాటిలో కూడా తమ సేవలను కొనసాగిస్తురని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కోశాధికారి డాక్టర్ హరిస్వామి సభ్యులు ఎ. రాజేందర్, పార్సిరాజేశ్వర్, ఆకుల అశోక్, రాజ్ కుమార్ సుబేదార్, వి శ్రీనివాసరావు, జితేంద్రమాలాని, శ్రీరామ్ సోనీ, జ్ఞాన ప్రకాష్, ధంపల్ శ్రీనివాస్, జుగల్ సోని, బాబు రావ్,డాక్టర్ నవీన్ మాలు, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప ఆలయానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్, తదితరులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో తిర్మన్ పల్లి గ్రామంలో గురువారం బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. బీరప్ప ఆలయం శిథిలావస్థకు చేరడంతో కురుమకులస్తులతో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరామని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే రూ.20లక్షల నిధులు మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో తిర్మన్‌పల్లి కురుమ కుల సంఘ పెద్దలు, తిర్మన్ పల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఇందూర్ మోహన్, ఇందూర్ సాగర్, పాల్ద సర్పంచ్ నవీన్, శ్రీనగర్ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, కొండూర్‌సర్పంచ అశోక్, పాల్ద పీఏసీఎస్ చైర్మన్ జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలి



ఆధార్ అప్‌డేట్‌చేస్తున్న నిర్వాహకులు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని న్యావనంది గ్రామపంచాయతీలో ఆధార్ అప్డేట్ క్యాంప్ నిర్వహించినట్లు ఆధార్ సెంటర్ నిర్వాహకులు గోపి తెలిపారు. 2010 నుండి 2015 మధ్యన ఆధార్ పొందిన ప్రజలు తప్పకుండా ఏదైనా గుర్తింపు పత్రాన్ని, ఓటర్ ఐడి, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, గ్యాస్ సిలెండర్ బుక్ తదితరాలు ఇచ్చి ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలన్నారు. అందులో భాగంగానే ప్రత్యేక క్యాంప్‌లు అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఆధార్ సెంటర్ నిర్వాహకుడు గోపి తెలిపారు. ఒకవేళ ఆధార్ అప్డేట్ చేసుకోకుంటే ఆధార్ ఇన్ యాక్టివేట్ అయ్యే అవకాశం ఉంటుందని, దీని వల్ల ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతారని అన్నారు. ఆధార్ అప్డేట్ క్యాంప్ నిర్వహించే ముందు గ్రామాల్లో దండోరా వేయించాలని సర్పంచ్‌లను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కనక శ్రీనివాస్, ఎంపీటీసీ రమేష్,పంచాయతీ కార్యదర్శి,గ్రామపజలు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ



సిరికొండ మండలంలో..

నవతెలంగాణ-సిరికొండ/ముప్కాల్

మండలంలోని పశువైద్య శాఖ తరపున గురువారం తాళ్ల రామడుగు , హుస్సేన్ నగర్ గ్రామాల్లో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణకు మందులు పంపిణీ చేశారు. దీనివల్ల నట్టలు పడిపోయి జీవాలు తొందరగా అభివృద్ధి చెందుతాయని, జీవక్రియ మెరుగు పడుతుందని, జీవాలకు అభివృద్ధి రేటు ఎక్కువగా ఉంటుందని వెటర్నరీ డాక్టర్ బాబురావు తెలిపారు. గొర్రెలు 1921, మేకలు 164, 23 మందలకు నట్టల నివారణ మందు తాగించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దానెం లక్ష్మి తిరుపతి, ఎంపీటీసీ డీ. గోవర్ధన్, రామడుగు సర్పంచ్ ఇజాప లక్ష్మీనర్సయ్య, వెటర్నరీ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆఫీస్ సబార్డినేట్ సతీష్ , పశుమిత్ర రంజిత్ మరియు గొర్రె,మేకల పెంపకం దారులు సంఘ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



ముప్కాల్: రెంజర్లలో..

ముప్కాల్: మండలంలోని రెంజర్ల గ్రామంలో వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న గొర్రెలకు, మేకలకు నట్టాల నివారణ మందులు గురువారం వేసినట్టు పశుసంవర్ధక శాఖ వైద్యులు ప్రణీత్ తెలిపారు. దాదాపు గ్రామంలో 600లకుపైగా గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు వేశామన్నారు. మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా నివారణ చర్యలు చేపట్టడం ద్వారా గొర్రెలు, మేకలు పూర్తి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, వీఎల్వో సరస్వతి, పసుమిత్ర సభ్యులు లక్ష్మీ, గొర్రెల, మేకల యజమానులు పాల్గొన్నారు..

ఘనంగా పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ సభ్యుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఉత్సవాలు గురువారం ప్రారంభించినట్టు గ్యామ గంగారాం తెలిపారు. ఆదివారం వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని, గురువారం అన్నసత్రం, శుక్రవారం బోనాలు. అనంతరం జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పాడి రైతుకు పెండ్లికానుకను అందజేసిన విజయ డెయిరీ అధికారులు



నవతెలంగాణ-గాంధారి

విజయ డెయిరీలో పాలు పోస్తున్న ఉత్నూర్ గ్రామానికి చెందిన మానంజి నడిపి వీరన్న కుమారుని పెండ్లికి విజయడెయిరీ తరుపున రూ.5000 నగదును అధ్యక్షులు నరేందర్‌రావు, కార్యదర్శి రాజేందర్‌రావు నడిపి వీరన్నకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ రాంచంద్రరావు, గాంధారి బీఎంసీయూ ఇంచార్జి, సూపర్‌వైజర్ రామారావు, సంజీవ్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి



నవతెలంగాణ-భిక్కనూర్

రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నడిపోళ్ళ రామస్వామి సూచించారు. గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ప్రేమ్‌కుమార్‌ను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బాబు, నాయకులు భూపాల్, ధన్‌రాజ్, వెంకటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఆర్థికసాయం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న మదన్ మోహన్ అభిమాని గాంధారి మండలం కాయితీ తండాకు చెందిన భామన్ సురేష్ హైదరాబాద్‌లో అతను చికిత్స పొందుతున్న హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు. అలాగే రూ.25000 ఆర్థిక సహాయం అందచేశారు. భామన్ సురేష్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మదన్ మోహన్ సూచించారు. భామన్ సురేష్ పూర్తిగా కోలుకునే వరకు అండగా, తోడుగా ఉంటానని మదన్ మోహన్ వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. వారి వెంట ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్దార్‌సింగ్, ముఖ్య నాయకులున్నారు.

బీజేపీలో చేరిన ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మాజీ మంత్రి, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్ బీజేపీ పార్టీలో గురువారం చేరారు. ఈటల రాజేందర్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పుస్తె, మట్టెలు వితరణ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేటకు చెందిన ఎల్లయ్య-సత్యవ్వ మనుమరాలు నరసవ్వ పెండ్లికి నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, తన కూతురు స్రవంతి పుట్టినరోజు సందర్భంగా పుస్తె మట్టలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సాయిలు తదితరులున్నారు.

డీఎస్పీ జోనల్ కన్వీనర్‌గా వసంత

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రానికి చెందిన వసంతను డీఎస్పీ జోనల్ కన్వీనర్‌గా నియమించినట్టు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బాలరాజు తెలిపారు. గత రెండు రోజుల క్రితం జిల్లాలోని మద్నూర్ మండలంలో ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ చేపడుతున్న పాదయాత్రలో చురుకుగా పాల్గొన్నారు. బీఎస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న వసంతను ఆమె పనితీరును పరిశీలించి జోనల్ కన్వీనర్‌గా నియమించినట్టు వివరించారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మాలవోతు ఎక్కపల్లి తండాలో రైతుల పంట పొలాల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్ కుమార్ పంటలను క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. మాలోత్ సంగ్యానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వరి పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రస్తుతం పంటలకు ఆశించిన అగ్గి తెగులు, బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు, మొగి పురుగు నివారణ గురించి రైతులకు వివరించారు. రైతులు నేనావత్ రమేష్, సవాత్ తిరుపతి, దేవిసింగ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన గైనికాడి రేణుకభాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే హన్మంత్‌షిండే వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం జక్కాపూరం దత్తు కూతురు పుట్టువెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు అంబారెడ్డి, మచ్చేందర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ అసిస్టెంట్‌కు సన్మానం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి గ్రామంలో ప్రాథమిక వెటర్నరీ అసిస్టెంట్ సమీయూద్దీన్‌ను పశుసంవర్ధక శాఖ అధికారి జేడీ బాలి అహ్మద్ ఆధ్వర్యంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు, ఎంపీటీసీ షేక్ జావిద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

నవతెలంగాణ-రాజంపేట్

చేపల పెంపకానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఏపీఎం సాయిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మండల సమైక్య కార్యాలయంలో నెలవారి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో ముఖ్యంగా బ్యాంకింగ్ శ్రీనిధి, రికవరీ గురించి చర్చించారు. అలాగే చేపల పెంపకం, సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకోవడం, డెయిరీ, గేదెల పెంపకం రుణాలపై సభ్యులతో చర్చించారు. సంఘం బుక్స్ అన్ని నెలవారీగా అప్‌డేట్ చేసుకోవాలని, ఏప్రిల్‌లో నిర్వహించే ఆడిట్ సిద్ధం చేసుకోవాలని గ్రామ సంఘం అధ్యక్షులకు సూచనలు అందజేశారు. రాజంపేట గ్రామంలో చేపల పెంపకానికి సభ్యురాలు పద్మ ముందుకు వచ్చిందని, వారికి శ్రీనిధి నుంచి రూ.3లక్షలు లోన్ మంజూరు చేసినట్టు వివరించారు. అలాగే మండలంలోని మిగతా గ్రామాల్లో 10 చేపల పెంపకం కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 21 సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయాలని వారికి కావలసిన రుణ సదుపాయం వీవో నుంచి లేదా శ్రీనిధి నుంచి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. సమావేశంలో అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి, కోశాధికారి లక్ష్మి, ఈసీ సభ్యులు, ఏపీఎం సాయిలు, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సౌజన్య, సీసీలు శ్రీనివాస్, సాయిలు, రమేష్, బాగయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో మభ్యపెడుతున్న ప్రభుత్వం

- బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం
- ఎంపీ ధర్మపురి అరవింద్



బోధన్ : మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

నవతెలంగాణ-బోధన్

ముఖ్యమంత్రి కేసీఆర్ మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని బీజేపీ నేత మేడపాటి ప్రకాష్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తూ ఒక బ్రోకర్‌లాగా పని చేస్తున్నారని విమర్శించారు. ఉస్మానియా హాస్పిటల్‌ను అన్నీ సౌకర్యాలతో కొత్తగా నిర్మిస్తామని చెప్పి ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. బోధన్‌లో ఈథనాల్ ఫ్యాక్టరీ నెలకొల్పి నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించి చెరుకు రైతులకు ఆదుకుంటామన్నారు. ఫ్యాక్టరీ కార్మికులకు బకాయి వేతనాలు ఇస్తామని చెప్పి వారికి మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కవితదని అన్నారు. లిక్కర్ స్కామ్‌లో 100 కోట్లు ఖర్చు చేయడం వచ్చింది కానీ.. కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వడంలో ఎందుకు మనసు రావడంలేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, అంతేకాకుండా బోధన్‌లో గెలిచేది బీజేపీ అభ్యర్థి అని అన్నారు. దేశవ్యాప్తంగా ఆవాస్ యోజనలో భాగంగా ఇండ్లు నిర్మిస్తుంటే తెలంగాణలో మాత్రం నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం లేదని అన్నారు. సీఎం చేసిన ఏ హామీ కూడా నెరవేరలేదన్నారు. దేశవ్యాప్తంగా 39 రైల్వేస్టేషన్లను ఆధునీకరించడానికి కేంద్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని అందులో నిజామాబాద్ రైల్వే స్టేషన్ కూడా ఉందని అన్నారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను బోధన్ నుంచి ప్రారంభించేలా త్వరలో రైల్వే శాఖతో మాట్లాడుతానని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల కంటే ప్రభుత్వ పథకాల ప్రచారానికి బడ్జెట్‌లో 1088 కోట్లు కేటాయించారని, ఇది ఎవడబ్బ సొమ్మని మండిపడ్డారు. ప్రధాని మోడీ తన తొమ్మిది సంవత్సరాల పాలనలో భారతదేశాన్ని అన్ని విధాలుగా ఉన్నత స్థానంలో నిలిపారని అది ఆయన కృషి ఫలితం అని అన్నారు. డిజిటల్ లావాదేవీలలో దేశం ప్రపంచంలోనే ఉన్నత స్థానంలో ఉందన్నారు. ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందించే స్థాయికి భారత్ ఎదగడం మోడీ ప్రభుత్వం ఘనత అని అన్నారు. టీఆర్ఎస్ నాయకులు కబ్జాలు, ఇసుక, మొరం దందాలు చేయడంలో ముందుంటారు కానీ.. ప్రజా సమస్యలను పట్టించుకోరని ఎద్దేవా చేశారు. అంతకుముందు బోధన్ పట్టణంలోని పాండు ఫారంలో 21 కోట్లతో నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయం పనులను పరిశీలించారు. అనంతరం బోధన్ పట్టణంలోని రైల్వే గేటు ఆర్‌వోబీ నిర్మాణంకై స్థల పరిశీలన చేశారు. సమావేశంలో బీజేపీ ముఖ్య నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, డాక్టర్ శివప్ప, పట్టణ అధ్యక్షుడు బాలరాజ్, సుధాకర్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీరుస్తాం

ఎంపీ ధర్మపురి అరవింద్ పాండు ఫారంలో నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయం పనుల పరిశీలనకు వెళ్లిన సందర్భంగా స్థానికంగా నివాసం ఉంటున్న నిరుపేద మహిళలు ఎంపీ అరవింద్‌తో తమ సమస్యలు పరిష్కరించాలని, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అడగడంతో ఆయన వారితో బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే మీ సమస్యలు తీరుస్తామని పేర్కొన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టణానికి దూరంగా ఉన్నా తమ సమస్యలు ఎవరూ పరిష్కరించడం లేదని మహిళలు ఎంపీ అరవింద్‌తో మొరపెట్టుకున్నారు.

నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపుర్ ఏ గ్రామంలో బీజేపీ ప్రజాగోస యాత్రలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఏ ఒక్కరోజైనా ప్రజల సమస్యలను చూశావా సీఎం కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ కార్మికుల బకాయి వేతనాలను ఇప్పించాలని ఎంపీకి వినతి..

బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు రావలసిన బకాయి వేతనాలను ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ గురువారం ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు ఎంపీ ధర్మపురి అరవింద్‌కు బోధన్‌కు వచ్చిన సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు ఉపేందర్ మాట్లాడుతూ.. బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని 2015 నుంచి అక్రమంగా లే ఆఫ్ చేసినప్పటి నుంచి నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు రావలసిన వేతన బకాయిలను చెల్లించలేదని అన్నారు. సర్వీసు మిగిలి ఉన్న కార్మికులను ప్రభుత్వ సంస్థల్లో విలీనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఎంపీని కోరారు. ఫ్యాక్టరీని తెరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించాలని ఆయనను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి లింగం, గాలయ్య, బాలకృష్ణ, నాగేశ్వరరావు ఉన్నారు.

తెలంగాణలో శివాజీ కలలు కన్న రాజ్యం

- ఎంపీ అరవింద్



నవీపేట్ : మాట్లాడుతున్న ఎంపీ

నవతెలంగాణ-నవీపేట్

తెలంగాణ రాష్ట్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ కలలు కన్న రాజ్యం త్వరలో రాబోతున్నదని నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ అన్నారు. మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో శివాజీ విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ సరిన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో అవినీతి, ప్రజా వ్యతిరేక పాలనతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని విమర్శించారు. బంగారు తెలంగాణలో రోడ్లన్నీ డమాల్ డోల్‌గా ఉన్నాయని ఇక బంగారు భారతదేశం నిర్మించేందుకు బీఆర్ఎస్‌ను స్థాపించారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో టీఆర్ఎస్‌ను భజంత్రీలు తప్పవని కేసీఆర్ బిడ్డ తీహార్ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. తనను ఇంత గొప్పగా స్వాగతం పలికిన నాళేశ్వర్ గ్రామస్తులతోపాటు మండల బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం పథకంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రమే చేస్తున్న రాష్ట్రం కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందని వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. నాళేశ్వర్ గ్రామాన్ని తన దత్తత గ్రామంగా భావిస్తానని ఏ అవసరమైన ఏ రాత్రయినా అందుబాటులో ఉంటానని శివాజీ విగ్రహ దాత మేడపాటి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. అంతకుముందు నవీపేట్ నుంచి నాళేశ్వర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరీన్, బీజేపీ నియోజకవర్గ బోధన్ ఇంచార్జ్ శ్రీధర్, పార్టీ అధ్యక్షులు ఆదినాథ్, కార్యదర్శులు ఆనంద్, రామకష్ణ, సర్పంచ్ రొడ్డ సుధాకర్, ఎంపీటీసీ రాధ, ముప్వ నాగేశ్వరరావు, శైలేష్ కుమార్, రచ్చ సుదర్శన్, చిన్న భీమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

500 కలశాలతో ఊరేగింపు

- జెండా ఊపి ఊరేగింపు ప్రారంభించిన ఎమ్మెల్యే హనుమంత్ షిండే



నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భరతమాత విగ్రహ ఏర్పాటు మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జుక్కల్ శాసనసభ్యులు, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే, బండ యప్ప మఠాధిపతి సోమయ్య స్వామితో కలిసి జెండా ఊపి భరతమాత విగ్రహ ఊరేగింపు ప్రారంభించారు. మహిళలు 500 కలశాలతో ఊరేగింపులో పాల్గొనగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ప్రజలు జాతీయ జెండా చేత భూని దేశభక్తి గేయాలు పాడుతూ మార్కండేయ మందిర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ నుంచి ప్రధాన వీధుల గుండా కొత్త బస్టాండ్ నుంచి ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగించారు. అనంతరం మహిళలు కలశాలలోని నీటితో భరతమాత విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఊరేగింపులో పాల్గొన్న వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటి వసతి ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలలో తాగునీటి వసతి



కుండలలో నీటి సౌకర్యం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని దోస్పల్లి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో హెచ్ఎం శంకర్ విద్యార్థులకు చల్లని తాగునీరును ఏర్పాటు చేశారు. ఎండలు ప్రారంభమైన దృష్ట్యా.. విద్యార్థులకు చల్లటి తాగునీటిని ఏర్పాటు చేసినట్టు వివరించారు.

డ్వాక్రా గ్రూప్ సభ్యులకు శిక్షణ

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం 55 గ్రామ సంఘాల అధ్యక్షురాల్లకు, సంఘం కార్యకర్తలకు మాడల్ గ్రామ సంఘాల తయారీలో భాగంగా రానున్న 5 సంవత్సరాల కాలంలో గ్రామ సంఘాల కలల లక్ష్యసాధనలో భాగంగా వార్షిక కార్యాచరణ ప్రణాళిక ఏ విధంగా తయారు చేసుకోవాలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంజీ రామచంద్రంగౌడ్ మాట్లాడుతూ.. మహిళా సంఘం సభ్యుల కలలు, చిన్న సంఘాల కలలు, గ్రామ సంఘాల కలలు రానున్న ఐదు సంవత్సరాలలో చేరుకోవడానికి ఈ ప్రణాళిక చక్కగా ఉపయోగపడుతుందని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు వెంకటేశం, రాజేశ్వరి, జయశ్రీ, అకౌంటెంట్ అన్నపూర్ణ, ఆపరేటర్ నరేష్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల విధులు భేష్

సెక్షన్ క్వాటర్స్ ప్రారంభోత్సవంలో జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-ధర్పల్లి

అటవీ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని, మరింత కృషి చేయవలసిన అవసరం ఉందని జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ అన్నారు. గురువారం అయన మండల కేంద్రంలో ఇటీవల విడుదల అయిన 27 లక్షలతో నిర్మించిన అటవీ శాఖా సెక్షన్ క్వాటర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరము మరో 30 లక్షలతో నిర్మించతలపెట్టిన బీట్ అధికారి కార్యాలయానికి భూమి పూజ చేశారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ.. అటవీ అధికారులు హరిత హారం కింద లక్షల చెట్లను నాటి వాటిని రక్షించే కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అడవుల్లోని క్రూర జంతువులకు వాటర్ బర్వెల్స్ ద్వారా కాపాడే ప్రయత్నం హర్షణీయమని అన్నారు. అనంతరం కార్యాలయాలకు కాంపౌండ్ వాల్ కు 5 లక్షలు మంజూరయ్యాయని మరో 5 లక్షలు నిధులు కావాలని అధికారులు వారిని కోరగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అలాగే అటవీ శాఖా కార్యాలయానికి స్థలాన్ని అందించిన రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి,మండల అధ్యక్షుడు మైపాల్ యాదవ్, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్, అటవీ శాఖా డిప్యూటీ రేంజ్ అధికారి ఆసిఫ్ అలీ, బీట్ అధికారులు ప్రవీణ్, ఖదీర్, ప్రణయ్, ప్రవీణ్, హరీష్, బేస్ క్యాంప్ అధికారి గణేష్, నాయకులు కిషోర్ రెడ్డి, లొక్కిడి రాములు, ఎంపీటీసీ గుగులోత్ స్వామి, శ్రీనివాస్ నాయక్, గోపాల్ నాయక్, సుభాష్, బొక్కల బాలయ్య, అరుగుల రాజేశ్వర్, చెలిమెల రాములు, రెవెన్యూ అధికారులు, హరిచారన్ తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మాత్రలు పంపిణీ



భిక్కనూర్ : మందు వేస్తున్న పలువురు

నవతెలంగాణ-విలేకరుల బృందం

తాడ్వాయి : మండల కేంద్రంతో పాటు, దేమికలాన్ గ్రామంలో 4379 గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను సర్పంచ్ సంజీవులు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గొర్రెల, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మూదాం నర్సింలు, దేమి సర్పంచ్ పోరాజు, ఎంపీటీసీ మెట్టు నర్సవ్వ సాయిలు, పశువైద్య అధికారిడాక్టర్ రామ్‌చెంద్రం, గొర్రెలమేకల పెంపకం ధరలు పాల్గొన్నారు.

కోటగిరి : మండలంలోని ఎత్తొండ, యాద్గార్పూర్ గ్రామాలలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను రెండువేల జీవాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎత్తొండ సర్పంచ్ సాయిబాబు, ఎంపీటీసీ సభ్యులు ఫరూక్, మార్కెట్ కమిటీ డైరక్టర్ తిప్పయ్య, నాయకులు గంగాధర్, పశువైద్యులు డా.సురేష్‌కుమార్, సిబ్బంది సధీర్ గౌడ్, జీవాల పెంపకందార్లు పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ గాల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, సర్పంచ్ స్వామి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతురెడ్డి, వైస్ చైర్మన్ పట్లూరి హనుమంత్‌రెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, రైతుబంధు గ్రామ కన్వీనర్ దుర్గారెడ్డి, పశువైద్యాధికారి డాక్టర్ దేవేందర్, సిబ్బంది అహల్య, సురేష్, ప్రదీప్, గొర్ల మేకల పెంపకం దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో గొర్రెలు(3327), మేకలు(1704)లకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గొప్పైడి జానకి, ఎంపీటీసీలు సంకరిలక్ష్మీ, రేణుక, గొర్రెల-మేకల పెంపకందారుల గౌరవ అధ్యక్షులు బీరయ్య, గొర్రెల పెంపకందారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్కంటి బుచ్చన్న, మండల పశు వైద్యాధికారి డా.ఆర్.రమేష్, పశుగణ సహాయకులు డి.జుగల్ కిషోర్, సిబ్బంది ఇస్మాయిల్, సాయికుమార్ గొర్రెల-మేకల పెంపకం దారులు జిర్ల మల్లయ్య, రెడ్డి మల్లేష్, రాజేందర్, జోగు పెద్దమల్లయ్య, శివమల్లయ్య, యాది మల్లయ్య, దొండడి భూమయ్య, భాస్కర్, మహేందర్, గంగారాం, లింగం తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : డొంగ్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మల్లాపూర్ సర్పంచ్ ధర్మవ్వ ప్రారంభించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోంగ్లి సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రామ్‌పాటిల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

గొర్రెలు, మేకల పెంపకం దారులు ఈ సదా అవకాశాలను సద్వినియోగం పరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జైపాల్ పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శశాంక్ పటేల్, సుల్తాన్‌పేట్ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు దావుద్ పటేల్, ఎంపీటీసీల పోరం మండలాధ్యక్షులు దీన్‌దయాల్, టీఆర్ఎస్ మండల నాయకులు సంజు, గ్రామ నాయకులు వీరేశం, డోంగ్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.వినీత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన తేదీ ఖరారు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంగడిబజార్ (వీక్లీ మార్కెట్)లో నూతనంగా నిర్మించిన ఊరడమ్మ ఆలయంలో ఊరడమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ముహూర్త పత్రికను గురువారం పెట్టారు. మార్చి 13 సోమవారం ఉదయం నుంచి 15వరకు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సదర్ సంఘం ప్రతినిధులు గెరిగంటి లక్ష్మీనారాయణ ముదిరాజ్, రామారెడ్డి సాయిలు మున్నూరు కాపు, కుంబాల ప్రభాకర్ యాదవ్, కారంగుల రాజిరెడ్డి, బండారి రాజాగౌడ్, ఆచార్యులు వడ్లూరి నరేంద్ర చార్యులు తదితరులు పాల్గొన్నారు.

వజ్జేపల్లిలో కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వజ్జపల్లి గ్రామంలో ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గైని అనుసూయ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కమిలి నర్సింలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ పులిగం సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శీనునాయక్, సర్పంచ్ ఎర్రం నర్సయ్య, రామారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



నవతెలంగాణ-ముప్కాల్

రోడ్డు ప్రమాదంలో వేల్పూర్ మండలం పడ్గల్ గ్రామానికి చెందిన వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. వేల్పూర్ మండలం పడ్గల్ గ్రామానికి చెందిన పడిగే చిన్న మల్లయ్య(51) బుధవారం బైక్ పై మెండోరా మండలం సావెల్ గ్రామంలో ఒక వివాహాది కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో పసుపు ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్ల బైక్‌పై వెళ్తున్న చిన్న మల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. ఆయన్ను వెంటనే 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి పడిగే చిన్న మల్లయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయినాథ్ గురువారం తెలిపారు. ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నుస్రత్ నగర్ శివారులో గల ఒర్రె వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. . శవం కుళ్లిపోయి ఉన్నదని, సుమారు వారం రోజుల క్రితం చనిపోయినట్లుగా ఉన్నదని అన్నారు. ఒంటిపై ఆరంజ్ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ప్యాంటు లేకుండా ఉన్నాడని తెలిపారు. సయ్యద్ రఫీయోద్దిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శవాన్ని ఎవరైనా గుర్తు పట్టినట్లైతే 5వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ 8712659844 కి ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు

రికార్డు టైంలో హైలెవెల్ వంతెనల నిర్మాణాలు పూర్తి

- రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- వారధులకు ప్రారంభోత్సవాలు
- బంజారాల సంక్షమానికి కేసీఆర్ పెద్దపీట
- తండాలను జీపీగా మార్చి అభివృద్ధి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి (వేల్పూర్)/భీంగల్

ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా వేల్పూర్, మోతె గ్రామాల్లో రికార్డు సమయంలో హై లెవెల్ వంతెనల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం వేల్పూర్ పెద్దవాగుపై రూ. 15 కోట్లతో నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ తో పాటు, మోతె కప్పల వాగుపై రూ. 12 కోట్లతో నిర్మించిన హై లెవల్ బ్రిడ్జలను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ వారధుల నిర్మాణాలతో వేల్పూర్-భీంగల్ మార్గంలో రవాణా సదుపాయం మరింతగా మెరుగు పడుతుందన్నారు. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే తన రెండు హై లెవెల్ వంతెనలను పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇంత స్వల్ప వ్యవధిలో బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి చేయవచ్చని ఆచారణాత్మకంగా నిరూపించిన ఆర్ అండ్ బీ అధికారులు, స్థానిక కాంట్రాక్టర్లను మంత్రి అభినందించారు. బ్రిడ్జిల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్:తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మారుమూల గిరిజన గ్రామాల్లోనూ పట్టణాల వలె అభివృద్ధిలో ముందుకు వెళ్లాయని, ఇందుకు సీఎం కేసీఆర్ కంకణబద్ధుడై ముందుకు సాగుతున్నాడని, రోడ్డు భవనాలు, గృహనిర్మాణ, శాసన సభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం పట్టకేంద్రంలోని 50 లక్షల నిధులతో నిర్మించిన బంజారా భవన్ ప్రారంభోత్సవం, సేవాలాల్ 284వ జయంతి ముగింపు వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. గత పాలకుల హయాంలో తాండలోని గిరిజనులు అభివృద్ధికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడిందని అన్నారు. ఇందుకు 500 జనాభా కలిగిన ప్రతి తండాను గ్రామపంచాయతీలుగా మార్చి 20 లక్షల రూపాయలను సొత భవనాలకు మంజూరు చేస్తున్నాడని తెలిపారు. 1276 కోట్లు వెచ్చించి తండాకు రోడ్డు సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. కల్పిస్తున్నామని దీంతో పాటు గృహ అవసరాలకు 100 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన కల్టెకర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహరాజ్ 18 వ శతాబ్దంలో అనే ఆంక్షలతో కూడిన అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సంఘ సంస్కర్తగా పనిచేశారని, కావున ఆయన ఆశయ సాధనకు కృషి చేసినపుడే ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని తెలిపారు. అనంతరం వేముల సురేందర్ రెడ్డి స్మారకార్థంగా నిర్వహించి క్రికెట్ టోర్నీ విజేతలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పట్టణకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమావత్ తుక్కాజీ కుమారుడు శ్రీకాంత్ పీహెచ్ పట్టా సాధించడంతో మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్, ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు శర్మనాయక్, బంజారా సంఘం జిల్లా నాయకుడు చంద్రునాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, బంజార నాయకులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: వేల్పూర్ మండలంలో బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి



భీంగల్‌లో..

కుక్కలను నియంత్రించండి

- అందరికి అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేయాలి
- మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు



నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఈ మధ్య కుక్కల దాడిలో ఒక బాలుడు చనిపోయాడని, నిజామాబాద్ మండలంలోనూ కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, పిల్లలకు పాణమయం ఉందని గాంధీ నగర్ సర్పంచ్ అనూష, చక్రధర్‌నగర్ సర్పంచ్ హరినాయక్ అన్నారు. కుక్కలను నియంత్రించాలని కోరారు. మండల సర్వసభ్య సమావేశం గురువారం జిల్లా పరిషత్‌లోని కమిటీ హాల్ లో నిర్వహించారు. దీనికి అధ్యక్షత ఎంపీపీ అనూష వహించగా ఎంపీడీవో మల్లేష్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. అసైన్డ్ భూములు కొందరికి రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని, మరికొందరికి జరగడంలేదని అందరికీ కూడా జరగాలని గుండారం సర్పంచ్ లక్ష్మణ్ రావు డిప్యూటీ తహసీల్దార్ రంజిత్‌కు వివరించారు. భగీరథ నీళ్లు కూడా అన్ని గ్రామాలకు రావడంలేదని, పైనుంచి ఏవో సమస్యలు ఉన్నాయని, వాటిని తొలగించి అన్నిగ్రామాలకు సమానంగా సరఫరా చేయాలని ధర్మారం సర్పంచ్ మిషన్ భగీరథ అధికారికి విన్నవించారు. పోడు భూములు పట్టాలు అందరికీ త్వరగా రావాలని అటవీ అధికారులకు తెలిపారు. సరైన కోరం లేకపోయినా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, మిషన్ భగీరథ అధికారి, అటవీ శాఖ అధికారి, పశు వైద్య శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఆరోగ్య శిబిరం

- కంటి వెలుగు శిబిరం నిర్వహించిన జీజీహెచ్, వైద్యారోగ్య శాఖ



సీపీకి వైద్యపరీక్షలు చేస్తున్న సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం, కంటి వెలుగు శిబిరం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్యారోగ్య శాఖ నిజామాబాద్ వారి సౌజన్యంతో సీపీ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం పోలీసు ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం, కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ..ప్రజలకు రక్షణ కల్పించే పోలీసుల ఆరోగ్య సంరక్షణ వైద్య ఆరోగ్యశాఖ బాధ్యతని అన్నారు. ఈశిబిరంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించామని, గుండెకు సంబంధించిన ఈసీజీ 2డి ఎకో పరీక్షలు నిర్వహించామని తెలిపారు.పోలీసు వ్యవస్థ లో అనేక రకాల ఇబ్బందులతో ఆరోగ్య సమస్యలు ఉంటాయని, వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్సను పొందాలని సూచించారు.

25న మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 25 శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఎంపీపీ పస్కా నర్సయ్య అధ్యక్షతన జరిగే ఈ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు హాజరు కావాలని ఆయన కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ దమ్మాజీ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కళ్లెం బొజారెడ్డి ,నాయకులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పిప్రిలో చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

పిప్రీ గ్రామంలో..

మండలంలోని పిప్రీ గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆశాపురం దేవి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, ఎంపీటీసీ సామెరా సురేష్ ,దేగాం ముఖేష్, టిఆర్ఎస్ నాయకులు నూతపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్నర్ మీటింగ్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో బీజేపీ కార్నర్ మీటింగ్ ప్రజాగోస- బీజేపీ భరోసా సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడారు. కార్యక్రమంలో దినేష్ కుల చారి, నాయకులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిలో యాల్ల సేవలు చిరస్మరణీయం

- నేడు యాళ్ల రాములు విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఆలూర్ రోడ్డుకు చెందిన మాజీ ఎంపీపీ యాల్ల రాములు అభివృద్ధికి నిర్విరామ కృషి చేశారు. 1995 మార్చి 18 నుండి 1996 అక్టోబర్ 21 వరకు ఎంపీపీగా పని చేశారు.

రోటరీ క్లబ్ అధ్యక్షునిగా పనిచేస్తున్న సమయంలో పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. 1960లో జన్మించిన యాల్ల రాములు పుట్టపర్తి దర్శనానికి వెళుతూ కర్నూలు జిల్లా బీచుపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. అందరితో కలుపుగోలుగా ఉండే యాల్ల రాములు హయాంలో మారుమూల గ్రామాలుసైతం అభివృద్ధి చెందాయి. ప్రజా నాయకునిగా, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం రాజకీయంగా తన వంతు సేవ చేసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన చేసిన అభివృద్ధి పనులు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. మండల పరిషత్ కార్యాలయం పక్కన ఆయన పేరుతో యల్ల రాములు మెమోరియల్ హాలు నిర్మించారు. స్థానిక ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి స్వయానా మేనమామ. నేడు పట్టణంలోని ఆలూరు బైపాస్ రోడ్డులో ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు. అందరి మదిలో మెదిలే యల్ల సేవలు ఎవ్వరు మర్చిపోలేరు. నేడు జరిగే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.



సతీమణితో యాల్లరాములు

మస్కట్ జైల్లో దోంచంద గ్రామ యువకులు

- కోటపాటిని కలిసిన కుటుంబ సభ్యులు
- రప్పించేందుకు చర్యలు చేపట్టిన కోటపాటి

నవతెలంగాణ-ఆర్మూర్

చెయ్యని నేరానికి రెండునెలలుగా మస్కట్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారని మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన ఇద్దరు యువకుల తల్లిదండ్రులు ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహ నాయుడును గురువారం కలిశారు. తమ పిల్లలను ఎలాగైనా ఇంటికి రప్పించాలని వేడుకున్నారు. ఈసందర్భంగా కోటపాటి మాట్లాడుతూ.. దోంచంద గ్రామ నకిలీ ఏజెంటు సలహా మేరకు మెట్‌పల్లికి చెందిన నకిలీ ఏజెంట్ (మస్కట్ లో ఇంకొక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు)కు లక్ష రూపాయలకు పైగా ఒక్కొక్కరు డబ్బులు పంపి, విజిట్ పై ఓమన్ దేశంలోని మస్కట్‌కు వెళ్లారన్నారు. మూడుపల్లి రఘునాథ్, ఏముండ్ల హరీష్ ఇద్దరికీ 21 సంవత్సరాల వయస్సు మాత్రమే ఉండడంతో 22 సంవత్సరాల నిండిన తర్వాత అక్కడి "బతాకా" రెసిడెన్సి ఇప్పించి పర్మినెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, పది నెలల పని చేయించుకున్నాడని తెలిపారు. చివరికి అక్కడ ఏ విధమైన వీసా వచ్చే పరిస్థితి లేకపోతే, వారిని అక్కడి పోలీసులకు అప్పగించి జైలుకు పంపాడని అన్నారు. జైలు నుండి అయితే త్వరగా ఇంటికి పోవచ్చని చెప్పి రెండు నెలలుగా జైల్లోనే ఉంచారని, ఇన్ని రోజులు ఏజెంట్ల మాటలు నమ్మి కుటుంబ సభ్యులు చివరికి తమ పిల్లలను ఇండియాకు రప్పించాలని వేడుకున్నారని తెలిపారు. కోటపాటి వెంటనే స్పందించి అక్కడి సబ్ ఏజెంట్, మస్కట్ లోని సబ్ ఏజెంట్లతో మాట్లాడి వివరాలు సేకరించి, మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీకి సమాచారం ఇచ్చారు. అక్కడి తెలంగాణ గల్ఫ్ కార్మిక నాయకుడు గుండేటి గణేష్ సహకారాన్ని కోరి ఇద్దరూ దోంచంద యువకులను త్వరలో ఇండియాకి రప్పించడానికి చర్యలు చేపట్టారన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బాధిత కుటుంబీకులు

అక్రమాలకు పాల్పడుతున్న వీసీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యాలయం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తా అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతుందని ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా తెలంగాణ విశ్వవిద్యాలయంలో 150 మంది ఉద్యోగులను నియమించడం చట్ట విరుద్ధమని, ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలోనూ అవకతవకలు జరిగాయని ఆయన విమర్శించారు. అర్హతలు లేని వారికి ప్రమోషన్లు కల్పించారని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఈ విశ్వవిద్యాలయంలో మాత్రమే నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాల భర్తీ చేయడం హాస్యాస్పదమని అన్నారు. విశ్వవిద్యాలయంలో ఇంత అవినీతి జరుగుతుంటే జిల్లా మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు కనీసం నిమ్మకు నీరెత్తినట్లు కూడా వ్యవహరించడం లేదని అన్నారు. రవీందర్ గుప్తా వీసీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విశ్వవిద్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుందని, రవీందర్ గుప్తాని తొలగిస్తే గాని విశ్వవిద్యాలయం పరిస్థితి గాడిన పడదని ఆయన తెలిపారు. వీసీపైన విచారణ జరిపించి నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేశారో వివరణ కోరాలని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వీసి రవీందర్ గుప్తా పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. సమావేశంలో వినోద్, అవిన్, నాయకులు సయ్యద్ అష్రాఫ్ , అరుణ్, లక్కీ, సచిన్, అయాన్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారాలు, దాడులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- మహిళ నాయకురాలు ఆలూర్ విజయ భారతి

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ అసెంబ్లీ మహిళా నాయకురాలు ఆలూర్ విజయభారతి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు మహిళపై అత్యాచారాలు, దాడులు పెరుగుతున్న అరికట్టలేని రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విజయభారతి, పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని బీఆర్ఎస్ గుండాలు బిజెపి దేవరకొండ మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు లక్ష్మీ పై లైంగిక వేధింపులకు పాల్పడడంతో మనస్థాపానికిగురై ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. కేఎంసి ఎంజీఎంలో లౌ-జిహాద్ వేధింపులకు, ర్యాగింగ్ కు గురి కావడంతో మనస్థాపము చెంది పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య ప్రయత్నం చేయడం తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు. ఈ సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని. అన్నారు. ఈ చర్యలకు పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. చర్యలు తీసుకోకపోతే మహిళలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు స్వభావికా గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోల్కం వేణు, పట్టణ ఉపాధ్యక్షులు భవాని నవీన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, ఉపాధ్యక్షులు సాయినాథ్ రెడ్డి, కార్యదర్శి రెడ్డి బోయిన దక్షిణామూర్తి, దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు పులి యుగంధర్, గిరిజన మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు గుగులోత్ తిరుపతి నాయక్ , ఆటో రమేష్, కుబీర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయభారతి